# కుట్రదారులతో అప్రమత్తంగా ఉండాలి

- అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు
- 'పాలమూరు'తో సస్యశ్యామలం
- ప్రజలంతా సంతోషంగా ఉన్నారు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- బీఆర్ఎస్‌లో చేరిన 70 మంది బీజేపీ నాయకులు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 12 : మహబూబ్‌నగర్ అభివృద్ధిని చూసి ఓర్వలేని కుట్రదారులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన బీజేపీ పట్టణ అధ్యక్షుడు అద్దని శ్రీనివాసులు, వార్డు అధ్యక్షుడు కాటం కృష్ణ, ఆంజనేయులు, అజయ్, చంద్రకాంత్, శ్రీకాంత్, నవీన్, ప్రవీణ్, కిశోర్, అలీతో సహా సుమారు 50 మంది నాయకులు గురువారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ అంటేనే అభివృద్ధి అనేలా చేశామని, భవిష్యత్తులో ఎవరూ ఊహించని స్థాయిలో మరింత డెవలప్‌మెంట్ చేస్తామన్నారు. సమైఖ్య రాష్ట్రంలో తాగునీరు, కరెంటు సరఫరా లేకపోవడంతో సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు గ్రామాలకు వెళ్లాలంటే భయపడే దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని, మౌలిక వసతులన్నీ సమకూర్చడంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి జిల్లా సస్యశామలంగా మారనున్నదన్నారు. గతంలో 14 లక్షల మంది ఉపాధి నిమిత్తం వలసలు వెళ్లేవారని, ఏ ఆపద వచ్చినా వైద్యం అందక హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి చికిత్స చేయించుకునేవారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వలసలకు ఫుల్‌స్టాప్ పడిందని, స్థానికంగానే ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మాల్యాద్రిరెడ్డి ఉన్నారు.


మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

***ఆర్థరైటిస్‌పై అవగాహన కల్పించాలి..***

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, అక్టోబర్ 12 : గతంలో 50, 60 ఏండ్ల వయస్సు వారిలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35, 45 ఏండ్లలోనే చూస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆడిటోరియంలో ప్రపంచ ఆర్థరైటిస్ డేలో మంత్రి పాల్గొని మాట్లాడారు. మోకాళ్ల నొప్పులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులు ముందుగానే అవగాహన కల్పించాలన్నారు. ఎలాంటి ఆహారం, మందులు తీసుకువాలో వివరించాలన్నారు. అత్యాధునిక వైద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మారాలని పిలుపునిచ్చారు. ఎస్వీఎస్‌లో వివిధ వైద్య అంశాలపై పరిశోధనలు జరగాలన్నారు. ఇక్కడికే దేశ విదేశాల నుంచి వైద్యులు వచ్చేలా చూడాలన్నారు. మహబూబ్‌నగర్‌ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చామని, వివిధ పరిశ్రమలు, సంస్థలు తరలివచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయన్నారు. దివిటిపల్లి ఐటీ కంఎనర్జీ పార్కులో ప్రఖ్యాత అమరరాజా లిథియం పరిశ్రమ ద్వారా 10 వేల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. కేసీఆర్ ఎకో అర్బన్ పార్కులో ఏర్పాటు చేసిన జంగల్ సఫారీ పట్టణానికి మణిహారంగా మారనున్నదన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎండీ డాక్టర్ కేజీ రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, డైరెక్టర్ రాంరెడ్డి, ఆర్థోహెచ్‌వోడీ డాక్టర్ ఆంజనేయులు, ప్రిన్సిపల్ డాక్టర్ జోషి, ప్రొఫెసర్ డాక్టర్ జగదీశ్వర్ ఉన్నారు.

# భారీ మెజార్టీని అందించాలి

- తొమ్మిదేండ్లల్లో ఎంతో అభివృద్ధి చేశాం
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన 300 మంది నాయకులు

నారాయణపేట, అక్టోబర్ 12 : బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తొమ్మిదేండ్లల్లో ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీని అందించాలని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని బొమ్మన్‌పాడ్, అప్పిరెడ్డిపల్లి, జిలాల్‌పూర్, ఎక్లాస్‌పూర్, బైరంకొండ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు దాదాపు 200 మంది గురువారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే కోయిలకొండ మండలం వింజమూర్ గ్రామానికి చెందిన 60 మంది, ధన్వాడ మండలం మీదికుంట తండాకు చెందిన 30 మంది గులాబీ కండువాలు కప్పుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లోకి వలసలు వస్తున్నారన్నారు. పార్టీలో ఉన్న పాత, కొత్త వారు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. మరోసారి అవకాశం ఇచ్చి మరింత అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పలువురు తెలిపారు. కార్యక్రమంలో పేట జెడ్పీటీసీ అంజలి, ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# అందరూ సమన్వయంతో పనిచేయాలి

- బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి
- ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి
- పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం

కోస్గి, అక్టోబర్ 12 : నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఫాంహౌజ్‌లో గురువారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమరం మొదలైందని, తక్కువ సమయం ఉండడంతో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ మేరకు నేడు పట్టణంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి భూగర్భ, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారన్నారు. పార్టీ నాయకులంతా కలిసి 48 రోజులు కష్టపడి పనిచేసి విజయం అందిచాలన్నారు. అనంతరం సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేను అర్చకులు సన్మానించారు. అలాగే అన్నదానంలో పాల్గొని భక్తులకు భోజనాన్ని వడ్డించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రామకృష్ణ, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజేశ్, నాయకులు హరి, వెంకట్‌నర్సింహులు, బాలరాజు, బాలేశ్, శ్రీనివాస్, హన్మంతు, ఆలయ కమిటీ సభ్యులు నర్సింహులు, హన్మంతు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో మోసం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. ఇచ్చేది లేదు
- అభివృద్ధిని విస్మరించిన వారికి ఓటడిగే హక్కు ఎక్కడిది..?
- 18న సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి
- కార్యకర్తల సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


ఊర్కొండలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిడ్జిల్, అక్టోబర్ 12 : కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరు గ్యారంటీల మాటున మోసం చేసేందుకు వస్తున్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉండి కూడా ఏమీ చేయలేని కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల్లో ఓటడిగే హక్కు లేదని దుయ్యబట్టారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు తాగునీరు, రోడ్లు, మురికి కాలువలు, కరెంట్ వంటి మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందని ప్రశ్నించారు. అప్పుడే ఏమీ చేయలేని వారు ఇప్పుడు వచ్చి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అభివృద్ధిని విస్మరించిన వారికకి ఓటేద్దామా..? నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న వారికి ఓటేద్దామా..? అనే విషయాలను ప్రజలు ఆలోచించాలన్నారు. కాంగ్రెస్ వారంటీ లేని గ్యారెంటీలు ఇస్తున్నదంటూ ఎద్దేవా చేశారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఆగమాగం అవుతున్నదని, తెలంగాణకు వచ్చి మళ్లీ అలాంటి పగటివేషాలే వేస్తూ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తున్నదన్నారు. అలాంటి కుప్పిగంతులను ప్రజలను నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 3 గంటల కరెంట్ కావాలా.. 3 పంటల కేసీఆర్ కావాలా.. తేల్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. పనిచేసే ప్రభుత్వాల వెంట ఉండాలని కోరారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు, గృహలక్ష్మి వంటి ఎన్నో రకాల పథకాలు ప్రజల దరికి చేరుతున్నాయన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఉండి గెలుపునకు కృషి చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించనున్న మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాంక్ అవుతుందన్నారు. ఈ నెల 18న జడ్చర్లలో నిర్వహించనున్న బహిరంగ సభకు సీఎం కేసీఆర్ వస్తున్నారని, ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

***లక్ష మెజార్టీతో గెలిపిస్తాం..***

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ముచ్చటగా మూడోసారి లక్ష మెజార్టీతో గెలిపిస్తామని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు తెలిపారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సంక్షేమ పథకాలే తమకు శ్రీరామరక్ష అని అన్నారు. పార్టీ కార్యకర్తలు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. సీఎం కేసీఆర్‌కు తిరుగులేదని.. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎదురులేదన్నారు. సమావేశంలో ఎంపీపీ సుదర్శన్, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులుగుప్తా, శ్యాంసుందర్‌రెడ్డి, బాలు, భీమయ్యగౌడ్, ప్రతాప్‌రెడ్డి, నిరంజన్, నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, ఎల్లయ్యయాదవ్, భాస్కర్, జగన్‌గౌడ్, భీంరాజు, నవీనాచారి, లక్ష్మణ్‌పవర్ తదితరులు పాల్గొన్నారు.

***బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి..***

ఊర్కొండ, అక్టోబర్ 12 : బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని పీవీ గార్డెన్‌లో మండల ముఖ్యనాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించగా సుమారు 400మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం కింద జడ్చర్ల నియోజకవర్గానికి 4000 ఇండ్లు రాగ ముఖ్యమంత్రితో మాట్లాడి వాటిని 6000కు పెంచినట్లు చెప్పారు. అయితే ఇది నిరంతర ప్రక్రియ అని ఎంత మంది అయినా ఇండ్లు నిర్మించుకోవచ్చని, అందరికీ అవకాశం కల్పిస్తామన్నారు. దళితబంధు లిస్టు ఇంకా ఫైనల్ కాలేదని ఎవరూ ఆందోళన పడొద్దని ఎలాగు మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని నేనే ప్రతి గ్రామానికి వచ్చి అందరి సమక్షంలోనే ఫైనల్ చేస్తానని హామీ ఇచ్చారు. 18న జడ్చర్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

***బీఆర్ఎస్ చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ..***

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బొమ్మరాజు పల్లి, నర్సంపల్లి, గుడిగాన్‌పల్లిల నుంచి 100 మంది కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, ఎంపీపీ రాధాజంగయ్య, జిల్లా కబడ్డీ, కరాటే చైర్మన్‌గా ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, వైస్‌ఎంపీపీ అరుణ్ కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి, మాజీ అధ్యక్షుడు గిరినాయక్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆలకే మా ఓటు..

- బతికున్నంత వరకు సీఎం కేసీఆర్‌కే మద్దతు
- ఏకగ్రీవ తీర్మానం చేసి పాతజంగమాయపల్లి వాసులు

కొత్తకోట, అక్టోబర్ 12 : 'ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికే మా ఓటు' అంటూ కొత్తకోట మండలంలోని పాతజంగమాయపల్లి గ్రామస్తులు గురువారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కనిమెట్ట-పాతజంగమాయపల్లి గ్రామాల మధ్య ఊకచెట్టు వాగుపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలు చంద్రబాబునాయుడు, వైఎస్సార్‌కు ఎన్నో సార్లు విన్నవించుకున్నామన్నారు. ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు మారినా తమ సమస్య మాత్రం తీరలేదన్నారు. ఉద్యమ నేత అయిన కేసీఆర్ ముఖ్యమంత్రి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఏర్పాటయ్యాక తమ కష్టాలను చూసి చలించి బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారన్నారు. ఇందుకుగానూ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.12.35 కోట్లు కేటాయించగా.. 80 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే 14 గ్రామాల ప్రజల కష్టాలు తీరనున్నాయన్నారు. అంతేకాకుండా పాత జంగామాయపల్లి గ్రామానికి బ్రిడ్జితోపాటు నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేసేందుకు జీవో వెలువడిందన్నారు. గ్రామానికి ఇంతగా మంచి చేస్తున్న సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నామన్నారు. తమ తలరాత మారుస్తున్న వారిని ప్రత్యక్ష దైవంగా భావిస్తున్నామన్నారు. బతికున్నంత వరకు సీఎం కేసీఆర్ వైపే నడుస్తామన్నారు.